పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# తల్లికి వందనం డబ్బులు తీసుకొస్తానని వెళ్లి అదృశ్యం

**ఇద్దరు చిన్నారులు తల్లి కోసం ఎదురుచూపులు**
**రెండేళ్ల కుమార్తెతో యువతి మాయం**
**ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల వేడుకోలు**
**తల్లి కోసం విలవిలలాడుతున్న ఇద్దరు పిల్లలు**
**టి. లక్ష్మి జాడ తెలిపాలని బంధువుల విజ్ఞప్తి**



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 15 :** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలానికి చెందిన టి. లక్ష్మి (26) అనే యువతి తన రెండేళ్ల కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మి, " తల్లికి వందనం" పథకం డబ్బులు తీసుకొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లినట్లు బంధువులు వెల్లడించారు. అనంతరం ఆ డబ్బులను డ్రా చేసి ఎక్కడికి వెళ్లిందో తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. లక్ష్మికి ముగ్గురు పిల్లలు ఉండగా, వారిలో ఇద్దరు చిన్నారులు ప్రస్తుతం తల్లి కోసం విలవిలలాడుతున్నారని బంధువులు తెలిపారు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు నాయుడుపేట ఎస్టీ కాలనీలో ఉన్నట్లు సమాచారం. లక్ష్మి ఆచూకీ తెలిసిన వారు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎవరికైనా సమాచారం ఉంటే 9912490051 లేదా 728606078 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# భావి భారత నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర

**వీపీఆర్ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**హాజరైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు పెన్ పవర్ ఆగస్ట్ 15 :** విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించడం, క్రమశిక్షణతో మెలగడమే నిజమైన దేశ నిర్మాణమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు, కనపర్తిపాడులోని వీపీఆర్ ఫౌండేషన్‌కు చెందిన వీపీఆర్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగిస్తూ, దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలంగానే నేడు 140 కోట్లకు పైగా భారతీయులు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. మన కులాలు, మతాలు వేరైనా మనమందరం భారతీయులమనే భావనతో ఉండాలని సూచించారు. భావి భారత నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవడం, ఒక చెట్టు నాటడం, క్రమశిక్షణతో జీవించడం వంటివి కూడా దేశ నిర్మాణంలో భాగమే అవుతాయని అన్నారు. విద్యార్థులు చేసే మంచి పనులే వారి భవిష్యత్తును, తద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ఈ స్కూల్ ఫౌండర్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆశయమని తెలిపారు. విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేసి, ఆయన కలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.

# దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యమే నిజమైన దేశభక్తి

**విడవలూరులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
**హాజరైన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కోవూరు పెన్ పవర్ ఆగస్టు 15 :** దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వామ్యం అందించడమే నిజమైన దేశభక్తి అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం విడవలూరు జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమని అన్నారు. దేశంలో ఎన్నో రకాల పండుగలు జరుపుకున్నప్పటికీ, అందరం కలిసి జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర్య దినోత్సవమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గాన్ని చూపినా, సుభాష్ చంద్రబోస్ పోరాట మార్గాన్ని ఎంచుకున్నా, భగత్ సింగ్ ఉరికంబం ఎక్కినా.. ఇవన్నీ భావి భారత భవిష్యత్తు కోసమేనని అన్నారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటీష్ పాలన నుంచి విముక్తి పొంది 79 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ రోజు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ నిర్మాణంలో విద్యార్థులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, ఉన్నత స్థాయికి ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఒక విద్యార్థి బాగా చదివితే అది దేశ నిర్మాణమేనని, ఒక యువకుడు నైపుణ్యాన్ని నేర్చుకుని ఉద్యోగం సాధిస్తే అది దేశ నిర్మాణమేనని అన్నారు. ఒక రైతు మరింత ఉత్పాదకత సాధించినా, ఒక మహిళ ఆర్థికంగా ఎదిగి మరో మహిళకు అండగా నిలిచినా అది కూడా దేశ నిర్మాణంలో భాగమేనని పేర్కొన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఒక మొక్క నాటడం కూడా దేశభక్తిలో భాగమే అవుతుందని తెలిపారు. విడవలూరు మండలానికి చెందిన పుచ్చలపల్లి సుందరయ్య పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం సమయంలో మహాత్మా గాంధీ బుచ్చిరెడ్డిపాళెం నుంచి విడవలూరు మీదుగా ఊటుకూరు వరకు ప్రయాణించి, ఇక్కడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న విడవలూరు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

**అభివృద్ధి చెందుతున్న భారత్ :** స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారతదేశం ఎంతో అభివృద్ధి చెంది, ప్రపంచంలో ఒక శక్తిగా ఎదుగుతోందని ఎమ్మెల్యే అన్నారు. విజ్ఞానం నుంచి సాంకేతికత వరకు, అంతరిక్షం నుంచి డిజిటల్ రంగం వరకు, మౌలిక వసతుల నుంచి ఆర్థిక అభివృద్ధి వరకు ప్రతి రంగంలో భారత్ తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలోని బలమైన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా ఎదిగిందని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో భారత శాస్త్రవేత్తలు వ్యాక్సిన్లను అభివృద్ధి చేసి మన దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాలకు కూడా సహాయం చేశారని గుర్తుచేశారు. ఒకప్పుడు ఇతర దేశాల నుంచి టెక్నాలజీని తీసుకున్న మనం, ఈ రోజు చంద్రుడిని చేరే స్థాయికి ఎదిగామని అన్నారు. ఇది మన శాస్త్రవేత్తల ప్రతిభ, మన యువత శక్తి, భారతదేశ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే మన లక్ష్యం ఇక్కడితో ఆగిపోకూడదని, 2047 వికసిత్ భారత్ మన ముందున్న లక్ష్యమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా 2047 వికసిత్ భారత్ విజన్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారని తెలిపారు. భావి తరాల కోసం ముందుగానే ఆలోచిస్తూ, ఈ రోజే బలమైన పునాదులు వేస్తున్నారని అన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, గురువులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసిస్తూ, విద్యార్థులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**మహిళా సాధికారతకు 'స్త్రీ శక్తి' పథకం :** మహిళల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి పథకం' గురించి ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిందని, మహిళలు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం వంటి అవసరాల కోసం స్వతంత్రంగా ప్రయాణించే అవకాశాలను ఈ పథకం కల్పిస్తోందని తెలిపారు. మహిళలకు అండగా ఈ పథకాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయాలని అన్నారు. మహిళల శక్తి ఏమిటో మన ప్రభుత్వం చూపిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నందువల్లే ఈ రోజు తనలాంటి మహిళా శాసనసభ్యులు ప్రజల ముందుకు వచ్చి సేవ చేసే అవకాశం లభించిందని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బహుజనుల సమస్యలపై డిమాండ్



**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని బహుజన నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా బహుజన కుటుంబాల్లో పేదరికం, నిరుద్యోగం,అనారోగ్యం,ఆకలి వంటి సమస్యలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. బహుజన కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సహాయం లేదా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బహుజనులకు ఆర్థిక, సామాజిక న్యాయం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. బహుజనులను పేదరికంలోనే కొనసాగిస్తే ప్రజల్లో ఆగ్రహం పెరిగి రాజకీయ పార్టీలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివాడి గోవిందయ్య, కత్తి శీను, చంద్రకుమార్, గణపతి,రాజా, వెంకటపతి, ముభారక్,సాదిక్ భాష,పర్వేజ్,వారిష్, రవి,కోటి,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు












**గంగవరం, పెన్ పవర్, ఆగస్టు 15 :** 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో విశిష్ట సేవలందించిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు శనివారం రంపచోడవరం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సేవా పురస్కారాలను అందజేశారు. గంగవరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్స్ పుండరీనాథ్ రాంబాబు జగదీష్ అలాగే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు కు సేవా పురస్కారాలు లభించాయి. వారు ప్రజలకు అందజేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, శాసనసభ్యురాలు శిరీష దేవి, జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఓ ఎస్ డి జవాలీ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వారిని ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,జనసేన అధ్యక్షుడు సిద్దు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శ్రీనివాస్ ,మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ,అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ గజేంద్ర కుమార్ ,ఎస్సై వెంకయ్య పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన వందే మార్ట్ ( వి మార్ట్)




**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు 15 :** 80 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శ్రీనివాస్ నగర్ లో ఉన్న వందే మార్ట్ ( వి మార్ట్) ఆధ్వర్యంలో,వందే మార్ట్ నిర్వాహకులు చంద్రశేఖర రెడ్డి,మల్లికార్జున రెడ్డి,రాఘవేంద్రల నిర్వహణలో, విజయ బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ జాతీయ పతాకం ఆవిష్కరించగా,రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమని నిర్వాహకులను అభినందించారు. వందే మార్ట్ నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి,రాఘవేంద్ర మాట్లాడుతూ తమ సూపర్ మార్కెట్ల వద్ద ప్రతి ఏటా స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించడంతోపాటు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తమ సిబ్బంది రక్తదానం చేస్తున్నామన్నారు. రక్త దాన శిబిరంలో 40 మంది దాతలు రక్త దానం చేశారు. వారికి పండ్లు,బ్లడ్ బ్యాంక్ తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వందే మార్ట్ నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి, రాఘవేంద్ర, భరత్ కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, ఎల్లారెడ్డి, జగదీష్ రెడ్డి, సురేష్ ,విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ రహమతుల్లా,రక్తదాన శిబిర నిర్వాహకులు దాదా భాయి,నజీర్, సద్దాం, రసూల్, కిషోర్ వందే మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# దామరమడుగు గ్రామపంచాయతీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 15 :** దామరమడుగు గ్రామపంచాయతీ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు(కేవీ శేషయ్య , కోర్ణ శేషకుమార్ ,ఎం చంద్రమోహన్ ,బి .కిషోర్ ,జి సుమంత్ )), గ్రామ పెద్దలు, యువత మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, దేశభక్తి మరియు సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు మౌలిక వసతుల మెరుగుదల కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా దామరమడుగు ముందుకు సాగాలి.

# విజయవాడలో పండుగ వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంత్రి లోకేష్





**విజయవాడ: పెన్ పవర్, ఆగస్ట్, 15 :** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విద్య, ఐటీ శాఖల మంత్రి హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ముందుగా పోలీస్, హోంగార్డ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, గర్ల్స్, జీఎన్ ఎమ్, యూత్ రెడ్ క్రాస్, మై భారత్, యూత్ ట్రైం బ్యాంక్ కంటిజెంట్ మంత్రి నారా లోకేష్ కు గౌరవ వందనం సమర్పించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు అనంతరం రాష్ట్ర ప్రగతిని సూచిస్తూ వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలు ప్రదర్శించారు. శ్రీకనకదుర్గ అమ్మవారి శకటం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శకటం, పంచాయతీ రాజ్ శాఖ శకటం, గ్రామీణాభివృద్ధి శకటం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ– జలవనరుల శాఖ శకటం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటం, వ్యవసాయ శాఖ శకటం, పశుసంవర్ధక, ఉద్యానశాఖ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం శకటం, పౌరసరఫరాల శాఖ శకటం, పాఠశాల విద్యాశాఖ– సమగ్ర శిక్ష శకటం, వైద్య, ఆరోగ్యశాఖ శకటం, రవాణశాఖ శకటం, పరిశ్రమల శాఖ శకటం, అటవీశాఖ శకటం, విజయవాడ నగరపాలక సంస్థ శకటం, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా శకటం ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విన్యాసాలు ప్రతిఒక్కరినీ అలరించాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి మంత్రి నారా లోకేష్ పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కల్లుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన



**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 15:** చిత్తూరు పోలీస్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యాశాఖ శకటం తరఫున గంగవరం మండలం కల్లుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. విద్యాశాఖ శకటంలో భాగంగా విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా ఉత్సాహభరితంగా కోలాటంప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యాశాఖ శకటం తరఫున చక్కటి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులతో పాటు వారిని శిక్షణ ఇచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు,కల్లుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచైతన్య, ఉపాధ్యాయులు రామయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయుడుపేట గాంధీ పార్క్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 15 :** నాయుడుపేట పట్టణంలోని గాంధీ పార్కులో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాయుడుపేట పట్టణంలోని ఎల్ ఏ సాగరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం గాంధీ పార్కులో జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ మహాత్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉత్తమ ఫలితాలు సాధించి, దేశ భవిష్యత్తులో భాగస్వాములుగా ఎదగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. స్వాతంత్ర అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఏ సాగరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్, వైస్ చైర్మన్ షేక్ జమీల, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అవధానం సుధీర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్, కరీంబాయి చెంచయ్య, మైలారి రాజశేఖర్, ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శిరసనంబేడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వేలూరు కళ్యాణ్ రెడ్డి**



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 15:** 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెళ్ళకూరు మండలం శిరసనంబేడు ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు టిడిపి యువనేత వేలూరు కళ్యాణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత కళ్యాణ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన అనంతరం వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా టిడిపి యువ నేత వేలూరు కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనేకమంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణత్యాగం చేయడం ద్వారా మనకు స్వాతంత్రం వచ్చిందని తెలియజేశారు. స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, నాయకులు వేలూరు సాయి గిరిధర్ రెడ్డి, శిరసనంబేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భాస్కర్, కృష్ణ ప్రసాద్, సుభాష్, చంద్ర, వంశీకృష్ణ, నాని, లీలా మోహన్, గ్రామ పెద్దలు, నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# న్యాయ సేవలకు గుర్తింపు..!!

**మూడవ అదనపు జిల్లా జడ్జి చేతుల మీదుగా అడ్వకేట్ బొల్లెద్దుల రవికుమార్‌కు మెమెంటో**



**నంద్యాల పెన్ పవర్ ఆగష్టు 15 :** ..న్యాయవాద వృత్తిలో సేవలు, నిబద్ధతకు గుర్తింపు లభించింది. అడ్వకేట్ బొల్లెద్దుల రవికుమార్‌ను మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు మెమెంటో అందజేసి, అభినందించారు. ..న్యాయస్థానంలో ప్రజలకు న్యాయపరమైన సహాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కేసుల విషయంలో చట్టపరమైన అంశాలను సమర్థంగా వినిపిస్తూ, న్యాయ ప్రక్రియపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా న్యాయవాదులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ..న్యాయవాద వృత్తి కేవలం వాదనలు వినిపించడానికే పరిమితం కాకుండా..బాధితులకు న్యాయం అందేలా చట్టపరమైన మార్గదర్శకత్వం చేయడం, న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించడం కూడా ముఖ్యమే. ఈ నేపథ్యంలో బొల్లెద్దుల రవికుమార్ సేవలను గుర్తించి, మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు చేతుల మీదుగా మెమెంటో అందజేయడం విశేషంగా నిలిచింది..!! ..న్యాయ రంగంలో గుర్తింపు పొందడం వెనుక నిరంతర అధ్యయనం, చట్టాలపై పట్టు, కేసులపై లోతైన అవగాహనతో పాటు వృత్తిపట్ల నిబద్ధత అవసరమని న్యాయవర్గాలు పేర్కొంటున్నాయి. రవికుమార్‌కు లభించిన ఈ గౌరవం న్యాయ వృత్తిలో యువ న్యాయవాదులు మరింత ఉత్సాహంతో సాగేందుకు దోహదపడుతుందని పలువురు అభినందించారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్ట్ 15:** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయం కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి ముఖ్య అతిథిగా పాల్గొని, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు తదితర పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శానిటేషన్



సిబ్బందికి, వాటర్ సిబ్బందికి, కరెంట్ సిబ్బందికి, బిల్ కలెక్టర్లకు, సచివాలయం సిబ్బందికి, మున్సిపల్ ఆఫీస్ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, అందరిని కూడా శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందించారు.. నిన్నటి రోజున మన ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా యాత్రలో భాగంగా 100 అడుగుల జాతీయ జెండాతో రిజిస్టర్ ఆఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.... బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు చైర్పర్సన్ తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇనమల చినబాబు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, నాయకులు, పాల్గొన్నారు..

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు పురస్కారాలు

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయుడుపేట శాఖ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు ఆధవరం నాగూరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో 2026 పబ్లిక్ పరీక్షల్లో నాయుడుపేట మండలంలోని తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన 10 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రెజరర్ బట్టా సుబ్రహ్మణ్యం మెమొంటోలు అందజేయగా, కె.వి. ప్రసాద్, ఆధవరం నాగూరయ్య, సిహెచ్. శశి తదితరుల ఆధ్వర్యంలో ఒక్కొక్క విద్యార్థికి రూ.1,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో సిహెచ్. శశి (అన్నమేడు) 588, ఏ. చందన (ఏ.ఎల్. సాగరం) 561, టీ. పూజిత (మేనకూరు) 575, సిహెచ్. జాహ్నవి (పుదూరు) 540, ఎస్. ప్రసన్న (పూడేరు) 519, కె. శివమణి (గొట్టిప్రోలు) 543, వై. తుష్యంత్ (కాపులూరు) 572, ఏ. ప్రదీప్ (నాయుడుపేట జెడ్పీహెచ్ఎస్) 563, సిహెచ్. భాను 587, కె. పల్లవి 587 మార్కులు సాధించారు. వీరిలో 8 మంది బాలికలు ప్రథమ స్థానంలో నిలవడం విశేషమని సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. పురస్కారాలు అందుకున్న 10 మంది విద్యార్థుల్లో 8 మంది బాలికలు ప్రథమ స్థానంలో నిలవడం విశేషమని సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగంలో బాలికలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ



ముందుకు సాగుతున్నారని అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈ రోజు సాధించిన విజయం మీ విద్యా ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మార్కులు సాధించడం మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ఇతర విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీ తత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సంఘ సభ్యులు పేర్కొన్నారు. పురస్కారం పొందిన విద్యార్థులు తమ విజయాన్ని ఇతరులకు స్ఫూర్తిగా మార్చుకోవాలని, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని పేర్కొన్నారు. దేశభక్తి, విద్యార్థుల బాధ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పెర్నాటి వెంకటేశ్వర్లు, పి.డి. ఉదయ శంకర్, కె.ప్రమీలాదేవి, జయమ్మ, మునగాల గోపికృష్ణ, శంకర్ రాజు, తమ్మిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె.కాలేషా జూనియర్, ఎస్.కె.కాలేషా సీనియర్, మనోహర్, సాయిబాబా, సుబ్రహ్మణ్యం, శశిధర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీలకు మదర్ థెరిసా డిగ్రీ విద్యార్థిని

**విద్యార్థికి 50వేల ఆర్థిక సహాయం**



**పలమనేరు, పెన్ పవర్, ఆగష్టు 15 :** అంతర్జాతీయ కరాటే పోటీలకు పట్టణానికి సమీపంలోని మదర్ థెరిసా కళాశాలలో బి.సి.ఏ.ఏ.ఐ గ్రూపు చదువుతున్న విద్యార్థిని పవిత్ర ఎంపికపైనట్లు కళాశాల కరెస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. శనివారం ఈసందర్భంగా విద్యార్థిని కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. కరెస్పాండెంట్ మాట్లాడుతూ.. మైసూరులో జరిగిన జాతీయ పోటీలలో విజయం సాధించి రానున్న సెప్టెంబర్ లో జపాన్ నందు జరగబోయే అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అర్హత సాధించిందని అన్నారు. పుంగనూరు ప్రైవేటు పాఠశాలలో డ్రైవర్ గా పనిచేస్తున్న గణపతి కుమార్తె పవిత్ర అన్నారు. తన 11వ ఏటనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయం సాధించి అనేక పతకాలు సాధించిందని, అలాగే అందుకు గాను విద్యార్థికి 50వేల రూపాయలు అందిస్తు న్నామన్నారు. ఈసందర్భంగా విద్యార్థి పవిత్ర ను క్యరెస్పాండెంట్ తో బాటు చైర్మన్ సునీల్, డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు మరియు అధ్యాపకులు తదితరులు అభినందించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గంగవరం, పెన్ పవర్ ,ఆగష్టు 15:** 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోనూ హనుమాన్ ఆటో యూనియన్ వద్ద తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు ,మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎంపీపీ కృష్ణారెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం ,పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వీరరాజు తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే దొర మామిడి సచివాలయంలో మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ గంగవరం సచివాలయంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కె గోపీనాథ్ ,మర్రిపాలెం పంచాయతీలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ విశ్వనాథ్, మొల్లేరు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో చైర్పర్సన్ పాము అర్జున పలు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర ఉద్యమం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మాజీ సర్పంచులు కలుముల అక్కమ్మ ,బుల్లియమ్మ ,వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు కే సిద్దు ,సత్యవేణి, పావని, పీసా ఉపాధ్యక్ష కార్యదర్శులు శివరామకృష్ణ, చిన్ని బాబు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతను చాటుతూ పురవీధుల్లో తిరంగా ర్యాలీ

**పలమనేరు, పెన్ పవర్, ఆగష్టు 15:** పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వివిధ వృత్తి సంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన తిరంగా ర్యాలీ జరిగింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ఆద్యంతం దేశభక్తి, జాతీయ సమైక్యతా స్ఫూర్తితో కొనసాగింది. పట్టణంలోని పురవీధుల గుండా జాతీయ జెండాలతో సాగిన ర్యాలీకి ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పలుచోట్ల పూలు చల్లి, తేనీరు అందజేసి, భోజన సదుపాయాలు కల్పించి ర్యాలీకి తమ సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఎన్‌జీఓ హోం ఎదురుగా మానవహారం ఏర్పాటు చేసి జాతీయ సమైక్యత, దేశభక్తి మరియు ఐక్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పి.పి.ఎస్. అధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి నారాయణ, సభ్యులు, ఏపీఎన్జీజీఓ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందబాబు ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వెల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాఫర్, మేస్త్రీ సంఘం అధ్యక్షులు గజేంద్ర, కార్పెంటర్ సంఘం అధ్యక్షులు అశోక్, బైక్ మెకానిక్ సంఘం



అధ్యక్షులు అక్బర్, ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు మరియు వివిధ వృత్తి సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. మన జెండా ఒక్కటే, మన దేశం ఒక్కటే, విభిన్నతలో ఏకత్వమే భారతదేశ బలం అనే సందేశంతో నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ పలమనేరులో జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.

# స్వాతంత్ర్య సమర యోధుల పోరాట ఫలితమే స్వాతంత్ర దినం : ఎస్సై దారం.ఆదిలక్ష్మి



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 15 :** మనం స్వేచ్ఛ స్వతంత్ర పౌరులుగా జీవిస్తున్నామంటే మన పూర్వీకులు, స్వాతంత్ర పోరాట యోధుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర దినం అని ఎస్ ఐ దారం.ఆదిలక్ష్మి తెలియజేశారు. ఆమె పెళ్ళకూరు నిలయాధికారి కార్యాలయంలో 80వ స్వాతంత్రదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దిన వేడుక జరిపించారు. జాతీయ గీతం, వందేమాతరం, మా తెలుగు తల్లికి అను గేయలాపన నిర్వహించి జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటికీ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడిచిందని గుర్తు చేశారు. మన దేశం ఆర్థిక ప్రగతి తో పాటు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో విదేశాలకు దీటుగా దూసుకుపోతుందని గుర్తు చేశారు. భారతదేశ పౌరులుగా మన దేశాభివృద్ధికి మన వంతు సహాయ సహకారాలు కూడా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# దొరవారి సత్రం ఫార్మసిస్ట్ కు జిల్లాస్థాయిలో ఉత్తమ సేవ పురస్కారం

**దొరవారి సత్రం, పెన్ పవర్, ఆగష్టు 15:** దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత నాలుగు ఏళ్లుగా ఫార్మాసిస్ట్ సేవలందించి పామంజి. మమత అటు ప్రభుత్వ అధికారుల నుండి, ఇటు తన విధులలో నాణ్యమైన సేవలందించిన ఆమెకు జిల్లాస్థాయి ఉత్తమ ఫార్మసిస్ట్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం. శనివారం దేశవ్యాప్తంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర



దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరుపతి జిల్లా వైద్య కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర దినం వేడుకలో ప్రశంసా పత్రం తో సత్కరించారు. విధుల్లో సమయపాలన, ప్రజారోగ్యంలో ప్రజలకు అవసరమైన ఔషధాలను అందించి గుర్తింపు పొందారు. అంతేకాకుండా ప్రభుత్వం పనిచేస్తున్న సిబ్బంది పనితీరు పరిశీలనకు నిర్వహించిన ఐ వి ఆర్ ఎస్ కాల్స్ లో కూడా ప్రజల అభిప్రాయం పాజిటివ్ గా రావడంతో జిల్లాస్థాయి పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పి హెచ్ సి డాక్టర్స్, చైతన్య, చంద్రకళ, తోటి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# చిల్లకూరు వ్యవసాయ పరపతి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 15:** పెళ్లకూరు మండల పరిధిలోని చిల్లకూరు వ్యవసాయ పరపతి కార్యాలయంలో అధ్యక్షుడు కె.వి. నాయుడు శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన అనంతరం వందన సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తి భావాలను కలిగి ఉండాలని కె.వి నాయుడు సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు నేతి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యదర్శికి ఉత్తమ పురస్కారం



**పలమనేరు, పెన్ పవర్, ఆగష్టు 15:** వ్యవసాయ మార్కెట్ కమిటీ, కార్యదర్శి సంజీవ్ కుమార్ తన విధినిర్వహణలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అయనకు మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఈ గౌరవం దక్కేలా ప్రోత్సహించిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులకు, పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులకు, అధికారులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని కలిగిస్తోందని, భవిష్యత్తులో మరింత అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలిలి


### స్వేచ్ఛా భారత నిర్మాణంలో వారి పోరాటం మరువలేనిది



**పెన్ పవర్ కారంపూడి :** కారంపూడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రజా వైద్యశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో మహనీయుల అపారమైన త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరయోధులు తమ కుటుంబాలను, సుఖసంతోషాలను పక్కనపెట్టి దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు. ఎంతోమంది లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు, చిత్రహింసలను ఎదుర్కొని, మరెందరో తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు దేశ స్వాతంత్ర్యం, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కేవలం జాతీయ పర్వదినాల రోజుల్లోనే కాకుండా, నిత్యం స్మరించుకోవాలని, వారి ఆశయాలను భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమైక్యత, దేశభక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని అంజయ్య సూచించారు. ముఖ్యంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంట శ్రీనివాసరెడ్డి, మండల ఎంపీపీ బొల్లినేటి కనకదుర్గ శ్రీనివాసరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొల్ల సురేష్ యాదవ్, టీడీపీ నాయకులు చప్పిడి రాము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీ మౌనిక, మాజీ సీహెచ్ఓ కె. మల్లయ్య, హెల్త్ అసిస్టెంట్ లాలు నాయక్, మస్తాన్‌వలి, ఏఎన్ఎం రమాదేవి బాయి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రకోటపై తొలిసారి రెపరెపలాడిన త్రివర్ణం

### ఆగస్టు 16, 1947న చరిత్ర సృష్టించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ



**చీరాల, పెన్ పవర్, ఆగస్ట్ 15:** భారత స్వాతంత్ర్య చరిత్రలో ఆగస్టు 16, 1947 ఒక ప్రత్యేకమైన రోజు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన మరుసటి రోజే భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట ప్రాకారాలపై తొలిసారిగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే సంప్రదాయానికి ఈ ఘట్టమే పునాది అయింది. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందింది. ఆ రోజు జరిగిన తొలి బహిరంగ జెండా ఆవిష్కరణ ఢిల్లీలోని ప్రిన్సెస్ పార్క్ వద్ద జరిగింది. పండిట్ నెహ్రూ అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అయితే ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసే చారిత్రక ఘట్టం మాత్రం మరుసటి రోజు, ఆగస్టు 16న జరిగింది. ఎర్రకోట ప్రాకారాలపై త్రివర్ణం రెపరెపలాడిన ఆ క్షణం దేశ ప్రజల్లో అపారమైన భావోద్వేగాన్ని నింపింది. స్వాతంత్ర్యం కోసం దశాబ్దాల పాటు సాగిన పోరాటం, వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఆ క్షణంలో స్మరణకు వచ్చాయి. ఈ సందర్భంగా నెహ్రూ చేసిన ప్రసంగంలో జాతీయ పతాకం ఏ ఒక్క వ్యక్తి లేదా రాజకీయ పార్టీ విజయానికి ప్రతీక కాదని, మొత్తం దేశ విజయానికి ప్రతీక అని స్పష్టం చేశారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి త్రివర్ణం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే ప్రసంగంలో మహాత్మా గాంధీని స్వాతంత్ర్య సాధనకు మార్గదర్శిగా నెహ్రూ స్మరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తుచేసుకున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను కూడా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఎర్రకోటపై భారత జాతీయ పతాకం ఎగురవేయాలన్న ఆయన కల నెరవేరినప్పటికీ, ఆ చారిత్రక దృశ్యాన్ని చూసేందుకు నేతాజీ జీవించి లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆగస్టు 16, 1947న ఎర్రకోటపై నెహ్రూ ఎగురవేసిన త్రివర్ణం కేవలం ఒక జెండా ఆవిష్కరణ కాదు. అది భారత స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛా భారతదేశ ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. 1948 నుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ప్రధానమంత్రి ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసే సంప్రదాయం కొనసాగుతోంది. నేటికీ ప్రతి ఆగస్టు 15న ఎర్రకోట ప్రాకారాలపై త్రివర్ణం రెపరెపలాడుతుండగా, దేశం నెహ్రూ ప్రారంభించిన ఆ చారిత్రక సంప్రదాయాన్ని స్మరించుకుంటోంది. చరిత్రలో ఆ రోజు ఒక సందేశాన్ని మిగిల్చింది --- త్రివర్ణం కేవలం మూడు రంగుల జెండా కాదు; అది భారతదేశ స్వేచ్ఛ, త్యాగం, ఐక్యత, ప్రజాస్వామ్యానికి ప్రతీక.

**(షేక్ మౌలాలి, చీరాల, ప్రత్యేక ప్రతినిధి)**

# ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న ఐదుగుళ్లపల్లి సెక్రటరీ



**మచిలీపట్నం,పెన్ పవర్ ఆగస్టు 15:** మచిలీపట్నం పెరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐదుగుళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. రామారావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ రామారావును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. పురస్కారం అందుకోవడం పట్ల ఆయనకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సహచరులు అభినందనలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇది తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని రామారావు పేర్కొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 15 :** గూడూరు మండలం రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్తు ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేటకు చెందిన మురాల ధనేష్, పీఏసీఎస్ అధ్యక్షులు వీరంకి సోమేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# కటారిపాలెంలో కలకలం ఇంట్లో దాచిన రూ.35 లక్షలు చోరీ





**వేటపాలెం, పెన్ పవర్, ఆగష్టు 15:** మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధి కటారిపాలెంలో భారీ నగదు చోరీ ఘటన కలకలం రేపింది. కటారి నరసింహారావు ఇంట్లో భద్రపరిచిన సుమారు రూ.35 లక్షల నగదు చోరీకి గురైనట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ భూమిని విక్రయించగా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని తన ఐదుగురు కుమార్తెలకు పంపిణీ చేశారు. మిగిలిన సుమారు రూ.35 లక్షలను ఇంట్లోని ట్రంకు పెట్టెలో భద్రపరిచారు. రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు ట్రంకు పెట్టెలో నగదు ఉందని పరిశీలించుకున్నట్లు తెలిపారు. అయితే ఉదయం నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం ఇంట్లోకి వెళ్లి చూడగా ట్రంకు పెట్టె కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. బంధువులు, ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించి పరిసర ప్రాంతాల్లో వెతికారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న చీరాల రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లో గాలింపు చేపట్టగా.. ఇంటికి సమీపంలోని చెట్ల పొదల్లో నగదు భద్రపరిచిన ట్రంకు పెట్టె లభించింది. అయితే అందులో నగదు మాత్రం కనిపించలేదు. చోరీకి పాల్పడింది కుటుంబానికి సంబంధించిన వ్యక్తులా? లేక బయటి వ్యక్తులా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం సిబ్బంది ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. చోరీ జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. భారీ మొత్తంలో నగదు చోరీకి గురైన ఘటనతో కటారిపాలెంలో ఆందోళన నెలకొంది. గతంలో ఇలాంటి భారీ చోరీలు అరుదుగా జరిగేవని గ్రామస్తులు తెలిపారు. చోరీకి పాల్పడిన వ్యక్తులు ఎవరు, నగదు ఎక్కడికి తరలించారు అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నవాబుపేట, పెన్ పవర్, ఆగష్టు 15:** మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బుజ్జా, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పఠాన్ ఇంతియాజ్ ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలతో కలిసి జాతీయ గీతంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పఠాన్ ఇంతియాజ్ ఖాన్ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, కూల్‌డ్రింక్స్‌ను బహుకరించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువు, భవిష్యత్తు గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆయనతో సంతోషంగా ముచ్చటించారు. కార్యక్రమంలో గౌసలాజం, ముక్తి ఖాసిం, చిన్నబాబు, నబిఖ, చిన్నిషా, సన్నీబాబు, ఇర్ఫాన్, షన్నీబాబు, బాజీ, జాని, ఖాజా బాజీ తదితరులతో పాటు నవాబుపేట గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# జి.వి.కె.సి. స్వామి దయానంద సరస్వతి సేవాశ్రమంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చీరాల, పెన్ పవర్, ఆగష్టు 15:** జి.వి.కె.సి. స్వామి దయానంద సరస్వతి సేవాశ్రమంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులే దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు శివప్రసాదరావు, శరత్‌బాబు, బాజి, బెంజమిన్, సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ పులిపాటి దినేష్‌బాబుకు ఉత్తమ డాక్టర్ అవార్డు

**బాపట్ల, పెన్ పవర్, ఆగష్టు 15 :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ పులిపాటి దినేష్ బాబుకు ఉత్తమ డాక్టర్ అవార్డు లభించింది. రాష్ట్రమంత్రి జి. రవికుమార్, జిల్లా కలెక్టర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఎమ్మెల్యేల సమక్షంలో ఆయన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. వైద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ పులిపాటి దినేష్‌బాబు సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనను అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ డాక్టర్‌గా పురస్కారం అందుకున్న డాక్టర్ పులిపాటి దినేష్‌బాబుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎన్.పి.ఆర్. విద్యా నెక్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 15 :** స్థానిక సాల్మన్ సెంటర్, పోలేరమ్మ ఆలయం సమీపంలోని ఎన్.పి.ఆర్. విద్యా నెక్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఎన్. ప్రకాశరావు జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను విద్యార్థులు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. భగత్‌సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, మహాత్మా గాంధీ తదితరులు దేశ స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. సమరయోధుల ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సుందర బాబు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశం కోసం వారు చేసిన సేవలను ఎప్పటికీ మరచిపోకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు ప్రదర్శించిన మానవ పిరమిడ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.కె. సుభాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు బహుమతులు అందజేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.

# సమానత్వ స్ఫూర్తితో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చీరాల,పెన్‌పవర్, ఆగష్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బేర్పేటలోని సెయింట్ లూక్స్ లూథరన్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలం శామ్యూల్ మోజెస్‌తో పాటు పలువురు క్రైస్తవ పెద్దలు, సంఘ సభ్యులు, దేవుని సేవకులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేవుని సేవకులు మాట్లాడుతూ.. భారతదేశం మనందరి దేశమని, ప్రతి భారత పౌరుడు సమానమేనని పేర్కొన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారతీయులుగా ఐక్యంగా జీవిస్తూ దేశ సమగ్రత, సమానత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. త్రివర్ణ పతాకం ప్రతి భారతీయుడి గౌరవానికి, స్వేచ్ఛకు, స్వాతంత్ర్యానికి ప్రతీక అని తెలిపారు. దేశంలో జన్మించిన ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా, సమానత్వంతో, గౌరవంగా జీవించే హక్కు ఉందని పేర్కొన్నారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. క్రైస్తవులపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను ఖండిస్తూ, దేశంలోని ప్రతి పౌరుడి హక్కులను గౌరవించాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేశంలో శాంతి, సమానత్వం, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాజా సాల్మన్ షాడోస్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు



**బాపట్ల, పెన్ పవర్, ఆగష్టు 15:** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సామాజిక సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న రాజా సాల్మన్ షాడోస్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. బాండెడ్ లేబర్ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాధితుల హక్కుల పరిరక్షణ, పునరావాసం, సామాజిక న్యాయం కోసం షాడోస్ సంస్థ ద్వారా రాజా సాల్మన్ చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఎస్పీ శ్రీ ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా రాజా సాల్మన్ షాడోస్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా రాజా సాల్మన్ మాట్లాడుతూ బాండెడ్ లేబర్, మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం తాము చేస్తున్న నిరంతర కృషికి లభించిన ఈ గుర్తింపు మరింత బాధ్యతతో సామాజిక సేవలను కొనసాగించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం, పునరావాసం కల్పించేందుకు తమ సేవలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న భట్టిప్రోలు ఎండిఓ



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 15 :** బాపట్ల జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకు భట్టిప్రోలు మండల అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ శనివారం అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భము జిల్లా కేంద్రమైన బాపట్లలో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవి కుమార్, జిల్లాకలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ ల చేతుల మీదుగా ఎండిఓ వెంకట రమణ అవార్డు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండిఓ కు పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## భట్టిప్రోలు తహసిల్దారు కు ఉత్తమ ప్రతిభ పురస్కారం



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 15 :** 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వి వినోద్ కుమార్ మరియు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న 8 మందికి అవార్డులు లభించాయి. వీరిలో భట్టిప్రోలు తహసిల్దారు జి. నాగరాజు,ఓలేరు వీఆర్వో ఎల్ సురేష్, కోనేటిపురం విలేజ్ సెక్రటరీ జి స్వప్న లకు ప్రతిభా పురస్కారం అందజేశారు. ఇదే విధంగా రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జి.ఎల్.ఎస్.ఆర్ ప్రసన్న,జూనియర్ అసిస్టెంట్ ఎన్. శ్రీనివాసరావు, జే.ఓ.ఏ. ఈ.యశ్వంత్ కింగ్స్, గొరిగపూడి వీఆర్వో సిహెచ్ పుల్లయ్య, వీఆర్ఏ ఎన్ వెంకటేశ్వరరావులకు అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఉద్యోగులను సహోద్యోగులు, గ్రామస్తులు అభినందించారు.

# మోదీ సహకారం... చంద్రబాబు దార్శనికతతో అద్భుత ప్రగతి దిశగా ఏపీ పరుగులు: ప్రత్తిపాటి

**చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్ర ప్రగతికోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.**
**చిలకలూరిపేటలో ప్రభుత్వ కార్యాలయాలు, టీడీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రత్తిపాటి**
**శారదా హైస్కూల్ విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించిన ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 15 :** చిలకలూరిపేట : 80వ స్వాతంత్ర్య దినోత్సవం దేశ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైందని, మోదీ నాయకత్వంలో భారత్ విశ్వగురువుగా ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచి, 140 కోట్ల ప్రజల గౌరవమర్యాదలు, ప్రతిభా సామర్థ్యాలకు ప్రత్యేక గుర్తింపు నిచ్చిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో పలుచోట్ల జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. తొలుత స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో, తర్వాత టీడీపీ కార్యాలయంలో, గవర్నమెంట్ హాస్పిటల్, మార్కెట్ యార్డులో ప్రత్తిపాటి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. చివరిగా శారదా హైస్కూల్ విద్యార్థులతో కలిసి ప్రత్తిపాటి ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి వందేమాతర గేయం. జాతీయ గీతాన్ని ఆలపించిన ప్రత్తిపాటి... అనంతరం యన్.సి.సి క్యాండిడెట్లు నిర్వహించిన మార్చ్ ఫస్ట్ ఎంతో అలరించిందన్నారు. పలుపోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానంచేసి, వారిని అభినందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**అమరావతి, పోలవరం సాకారంతో చంద్రబాబు దార్శనికతకు మరోసారి ప్రపంచ గుర్తింపు :** దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ మార్క్ పనితీరు కనిపిస్తోందని, యువత లక్ష్యాల సాధనకు ఆయన అందిస్తున్న తోడ్పాటును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువత జీవితాలను తీర్చిదిద్దేందుకు మోదీ కృషి చేస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలు భారతీయ యువత శక్తి సామర్థ్యాలు, మేథస్సును గుర్తించేలా చేయడంలో మోదీ ప్రత్యేక విధానాలు అమలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రప్రజల సుఖ సంతోషాలు, ఏపీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. పోలవరం.. అమరావతి నిర్మాణంతో పాటు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికోసం ఆయన పడుతున్న కష్టాన్ని యువత గుర్తించాలన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం సాకారంతో చంద్రబాబు దార్శనికతను మరోసారి ప్రపంచం కొనియాడే రోజు త్వరలోనే వస్తుందన్నారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ లు ఏపీకి వచ్చేలా తీవ్రంగా శ్రమించారని, అభివృద్ధి.. సంక్షేమమనే జోడు గుర్రాల స్వారీతో 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఏపీని కీలకభాగస్వామిగా మార్చేందుకు ముగ్గురు నాయకులు నిర్విరామంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఐదేళ్ల జగన్ విధ్వంసంతో నామరూపాల్లేకుండా పోయిన రాష్ట్రాన్ని, కేవలం రెండేళ్లలోనే చంద్రబాబు పునర్నిర్మించారన్నారు. చంద్రబాబు, లోకేశ్ ల కృషి వల్లే రాష్ట్రంలో దేశంలో మరే ప్రభుత్వం అమలుచేయని పథకాలు ప్రజలకు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి భారతీయుడు మనసునిండా దేశభక్తిని నింపుకొని, భారతావని విజయప్రస్థానంలో భాగస్వామి కావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎమ్మార్వో వేణు, టీడీపీ ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, డాక్టర్లు, అధికారులు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల పోరాటాలను ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 15 :** స్వాతంత్ర్య దినోత్సవ వేళ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రతి గుండెలో దేశభక్తి ఉప్పొంగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. మువ్వన్నెల జెండాకు వందనం చేశారు. తొలుత స్థానిక తూర్పు కార్యాలయం, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం, అంజుమన్ పాఠశాల, బీఆర్ స్టేడియం కాంప్లెక్స్, కల్ప అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగడిగుంట చాకలిబజారు, నల్లచెరువు మినీ లారీ స్టాండ్, ఇక్బాల్ మసీద్ కాంప్లెక్స్, బేరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాయాబజార్, పల్నాడు బస్టాండ్ ఆటోస్టాండ్, తారకరామనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకాని రోడ్డు, ముస్లిం కబరస్తాన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, పూల మార్కెట్, బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంజుమన్ షాదీఖానా వద్ద జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ విలువలను తెలుసుకోవాలని సూచించారు. విద్య ద్వారా పొందే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను గౌరవించడం, వారి కష్టాలను అర్థం చేసుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతోపాటు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలన్నారు. చదువు మన భవిష్యత్తుకు బాట వేస్తే, దేశభక్తి మన వ్యక్తిత్వానికి బలం ఇస్తుందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో విద్య, వైద్య రంగాలతోపాటు పారిశ్రామిక అభివృద్ధి వేగవంతంగా సాధించామన్నారు. మహిళా సాధికారతకు ఉచిత బస్సు ప్రయాణం, 33 శాతం మహిళా రిజర్వేషన్ వంటి అంశాలు బలం చేకూర్చాయని చెప్పారు. తొలుత అంజుమన్ షాదీఖానాలో ఎమ్మెల్యే నసీర్ రక్తదానం చేశారు.



## నాగిరెడ్డిపాలెం ఎస్ టి కాలనీ ఎంపీపీ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బెల్లంకొండ ఆగస్టు 15 పెన్ పవర్ :** బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెం గ్రామంలో స్థానిక ఎస్టి కాలనీ ఎంపీపీ స్కూల్లో 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు జెండా వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీతారాం రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యశ్రీ ఏవిధంగా వచిందో ఆయన పిల్లలకు క్షుణ్ణంగా వివరించారు. దేశ విముక్తి కోసం మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహానుభావులు చేసిన ప్రాణత్యాగాలను, వారు ఎదుర్కొన్న అసంఖ్యాక పోరాటాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, ఇప్పటి నుంచే కఠినమైన క్రమశిక్షణతో మెలగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో ఉన్న విద్యార్థులను అభినందించారు వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు నాయకులు దుగ్గి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ శక్తి చిహ్నంగా నిలిచింది : ప్రత్తిపాటి

**స్త్రీ శక్తితో చంద్రబాబు మహిళల ఆర్థికభద్రతకు నిజమైన భరోసా అందించారు.**
**మహిళలతో కలిసి స్త్రీశక్తి పథకం తొలి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 15 :** రాష్ట్ర మహిళల ఆర్థిక సాధికారతకు స్త్రీ శక్తి పథకం చిహ్నంగా నిలిచిందని, పథకం అమలుతో ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల జీవనభద్రతకు నమ్మకమైన భరోసా అందించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా చిలకలూరిపేట ఆర్టీసీ డిపోలో మహిళలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పథకంపై మహిళలతో మాట్లాడి, వారి అభిప్రాయాలు, స్త్రీ శక్తి ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**ఏడాదిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు.. ప్రతి కుటుంబానికి నెలకు రూ.1,500 నుంచి రూ.2 వేల ఆదా :** స్త్రీ శక్తి పథకానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.3వేల కోట్లకు పైగా ఖర్చుచేసిందని, కేవలం ఏడాదిలోనే 87 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదు అయ్యాయని, ఇంతటి అద్భుతమైన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నందుకు ప్రజాప్రతినిధులుగా తాము గర్విస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సగటున రోజుకు 24 లక్షల మంది మహిళలు స్త్రీ శక్తి పథకంద్వారా ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని, ప్రతి కుటుంబానికి నెలకు రూ.1,500 నుంచి రూ.2వేల వరకు ఆదా అవుతోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. విద్యార్థినులు, గృహిణులు, చిరువ్యాపారాలు చేసుకునే మహిళలకు పథకం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు విరివిగా ఆలయాల సందర్శన చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరిముల్లా, ఆర్టీసీ డి.యం వేణు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ హైస్కూల్‌కు రూ.2.25 లక్షల ఫర్నిచర్ అందించిన పూర్వ విద్యార్థులు



**మచిలీపట్నం, పెన్ పవర్,ఆగస్టు 15:** మచిలీపట్నం హిందూ హైస్కూల్‌లో 1977–80 మధ్య చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థకు రూ.2.25 లక్షల విలువైన ఫర్నిచర్‌ను అందజేశారు. విద్యార్థుల అవసరాల కోసం 30 టేబుల్స్, బెంచీలను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి అందించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పూర్వ విద్యార్థులు మామిడి మురళీకృష్ణ, లంకిశెట్టి బాలాజీ, లంక శాస్త్రి, పిసపాటి శర్మ, రమణ మామిడి జయ తదితరులు కలిసి ఫర్నిచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, సుమారు 46 ఏళ్ల క్రితం తాము చదువుకున్న విద్యాసంస్థకు చిన్న సహాయం చేయడం ద్వారా పాఠశాల రుణం తీర్చుకున్నామన్న సంతృప్తి కలిగిందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా ఫర్నిచర్ అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు బీజేపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుంటూరుపెన్ పవర్, ఆగస్ట్, 15:** బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో లాలాపురం రోడ్డులోని జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు జూపూడి రంగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమన్నారు. జూపూడి రంగరాజు మాట్లాడుతూ అమరవీరుల త్యాగస్ఫూర్తితో దేశ ఐక్యత, ప్రగతి కోసం ప్రతి పౌరుడు తనవంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ సీఐ పి. రమేష్‌కు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం




**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలో విశిష్ట సేవలందించిన చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్ ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తింపు పొందారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ఆయన కనబరిచిన అంకితభావానికి గాను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా అడ్మిన్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి చేతుల మీదుగా ఆయన ఘనంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సబ్ డివిజన్ స్థాయిలో చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ ఈ పురస్కారాన్ని దక్కించుకోవడం పట్ల పోలీస్ శాఖతో పాటు స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న ఆయనను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## కారంపూడి లో ఘనంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగినేడి ధనుంజయరావు సేవా ట్రస్ట్ కన్వీనర్ సంగినేడి బాలకృష్ణ**
**ఘన స్వాగతం పలికిన పట్టణ అధ్యక్షుడు బొమ్మన శేషగిరిరావు కూటమి నేతలు, అధికారులు.**

**పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ ఆగస్టు 15:** మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో శనివారం 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సంగినేడి ధనుంజయరావు సేవ ట్రస్ట్ కన్వీనర్ సంగినేని బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు తదుపరి స్వాతంత్ర సమరయోధుల ఫోటోలకి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు, నగర ప్రజలు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఏడాది - ఆర్థిక స్వావలంబనకు 'స్త్రీ శక్తి' బాట రాచకొండ లక్ష్మయ్య

**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 15 :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక సాధికారతకు మన కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన 'స్త్రీ శక్తి' పథకం ఈ ఏడాది విజయవంతం చేసుకుంది. ఉచిత ప్రయాణం: ఎక్కడికైనా, ఎన్నిసార్లయినా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. అపూర్వ స్పందన: ఇప్పటివరకు 87 కోట్ల ప్రయాణాలు పూర్తి కాగా, రోజువారీగా సగటున 24 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారు. భారీ నిధులు: మహిళల ప్రయాణం కోసం ప్రభుత్వం రోజుకు రూ. 8.53 కోట్లు సబ్సిడీ అందిస్తూ, ఏడాదిలో మొత్తం రూ. 3,095 కోట్లు ఖర్చు చేసింది. మహిళల ఆత్మగౌరవాన్ని రెట్టింపు చేసేలా రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్నందుకు గర్వంగా ఉందని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

